ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 26.08.2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ఈ ఉదయం అహ్మదాబాద్, హన్సల్‌పూర్ లో మేడిన్ ఇండియా బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు "e VITARA"ను జెండా ఊపి ప్రారంభించారు.

2. భారత రక్షణ వ్యవస్థను శత్రు దుర్భేద్యంగా మార్చేందుకు దేశీయంగా 'సుదర్శన చక్ర' పేరుతో అత్యాధునిక రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు రక్షణ సిబ్బంది శాఖాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు.

3. భారతదేశ దిగుమతులపై అమెరికా అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తూ అధికారికంగా బహిరంగ నోటీస్ జారీ చేసింది. ఈ కొత్త సుంకాలు రేపటి నుంచి అమలులోకి వస్తాయి.

4. ఢిల్లీ, చండీఘడ్, హర్యానా, పంజాబ్, జమ్మూ కశ్మీర్, లధాఖ్, ఒడిస్సా, కోస్తాంధ్రప్రదేశ్ లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

**PM-GUJARAT VISIT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ఈ ఉదయం అహ్మదాబాద్, హన్సల్‌పూర్ లో మేడిన్ ఇండియా బ్యాటరీ ఎలక్ట్రిక్ వాహనాలు "e VITARA"ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాలు యూరప్, జపాన్ వంటి కీలక మార్కెట్లతో సహా 100 పైగా దేశాలకు ఎగుమతి అవుతాయి. మోదీ అహ్మదాబాద్ లోని సుజుకి మోటార్ ప్లాంట్‌ను సందర్శించారు. స్వచ్ఛ శక్తిలో స్వావలంభన దిశగా టిడీఎస్ లిథియం – అయాన్ బ్యాటరీ ప్లాంట్ లో పర్యావరణ వ్యవస్థ తదుపరి దశను కూడా ప్రారంభించారు. బ్యాటరీ విలువలో 80 శాతానికి పైగా ఇప్పుడు మన దేశంలోనే తయారవుతోంది. ఈ గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ పర్యావరణ వ్యవస్థకు ప్రోత్సాహన్ని అందిస్తుంది.

**NSD**

**RAN SAMWAD-2025**

భారత రక్షణ వ్యవస్థను శత్రు దుర్భేద్యంగా మార్చేందుకు దేశీయంగా 'సుదర్శన చక్ర' పేరుతో అత్యాధునిక రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు రక్షణ సిబ్బంది శాఖాధిపతి జనరల్ అనిల్ చౌహాన్ తెలిపారు. 2035 నాటికి ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈరోజు మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో ఆర్మీ వార్ కాలేజీలో నిర్వహించిన త్రివిధ దళాల సదస్సు 'రణ్ సంవాద్ 'ను ఉద్దేశించి ప్రసంగించారు. "యుద్ధ తంత్రంపై సాంకేతికత ప్రభావం" అనే అంశంపై మరింత చర్చించాల్సిన అవసరము దని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రస్తావించిన 'సుదర్శన చక్ర' ప్రాజెక్టు గురించి ఆయన ప్రత్యేకంగా వివరించారు.

**NSD**

**INDIAN NAVY**

విశాఖపట్నంలో ఈరోజు ఉదయగిరి , హిమగిరి P-17A అధునాతన యుద్ధనౌకలు భారత

నావికాదళంలో చేరతాయి. ఈ కార్యక్రమానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహిస్తారు. ఇవి దాదాపు 6 వేల 700 టన్నుల బరువు కలిగి ఉంటాయి. ఇంతకుముందున్న శివాలిక్-క్లాస్ యుద్ధనౌకల కంటే ఇవి కాస్త పెద్దవిగా ఉంటాయని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

బైట్

**NSD**

**REV PRESIDENT-FIJI**

ఫిజి ప్రధానమంత్రి సితివేని రబుకా నిన్న న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకున్నారు. పసిఫిక్ ద్వీప దేశాలతో సంబంధాలు, అభివృద్ధి భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడానికి భారత్ కట్టుబడి ఉందని, వాటిలో ఫిజి ప్రత్యేక భాగస్వామిగా కొనసాగుతుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత సంస్థలలో ఫిజి అధికారులకు ITEC శిక్షణా కార్యక్రమాలు అందించడంతో సహా, భారత్-ఫిజి సంబంధాలలో సామర్థ్య నిర్మాణం పెంపొందించడం ఎల్లప్పుడూ ఒక ముఖ్యమైన అంశంగా ఉందని ద్రౌపది ముర్ము చెప్పారు. ఫిజీ ప్రధానమంత్రి పర్యటన ఇరు దేశాల మధ్య సహకారానికి కొత్త బాటలు వేస్తుందని, ఇది రెండు దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందని ఇరువురు విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

**బ్రేక్**

**GOVT – COMMITTEE**

భారత తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, గిరిజన విప్లవ నేత బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను, మాజీ ప్రదానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను జరుపుకోవడానికి ప్రభుత్వం మూడు ఉన్నత స్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు కమిటీలకు ఛైర్మన్‌గా ఉంటారని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ తెలియజేసింది. దేశ వ్యాప్తంగా ఉత్సవ ప్రణాళికలు,

కార్యక్రమాలను ఆమోదించడం, పర్యవేక్షించడం, మార్గనిర్దేశం చేయడం ఈ కమిటీ బాధ్యతగా ఉంటి.

**NSD**

**US - INDIA – TARIFFS**

భారతదేశ దిగుమతులపై అమెరికా అదనంగా 25 శాతం సుంకాలను విధిస్తూ అధికారికంగా బహిరంగ నోటీస్ జారీ చేసింది. ఈ కొత్త సుంకాలు రేపటి నుంచి అమలులోకి వస్తాయి. ఈనెల 6న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన ఈ కార్యనిర్వాహక ఉత్తర్వులో నోటీసుకు అనుబంధంగా జాబితా చేసిన విస్తృత శ్రేణి భారతీయ ఉత్పత్తులకు ఈ సుంకాలు వర్తిస్తాయి. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలును కొనసాగించినందుకు జరిమానాగా అమెరికా భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై లేవీని 50 శాతానికి పెంచింది. ఇదిలా ఉండగా, అమెరికా అదనపు సుంకాన్ని విధించడాన్ని ఖండిస్తూ భారత్... ఈ చర్య అన్యాయము, అసమంజసమూ అని పేర్కొంటూ తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి యధాశక్తి ప్రయత్నిస్తానని భారత్ చెప్పింది.

**NSD**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 5వ సంచిక. కాగా , ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్ , AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

**IMD-WEATHER**

ఢిల్లీ, చండీఘడ్, హర్యానా, పంజాబ్,. జమ్మూ కశ్మీర్, లధాఖ్, ఒడిస్సా, కోస్తాంధ్రప్రదేశ్ లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే చత్తీస్ గడ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ మధ్యప్రదేశ్, మధ్య మహారాష్ట్ర, కొంకన్, గోవా, కర్నాటక, కేరళ, మాహే, తెలంగాణల్లో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ పేర్కొంది. రాజస్థాన్, బీహార్, గుజరాత్, జార్ఖండ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవుల్లో కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**SHIVRAJ CHOUHAN – IISER**

అమెరికా నుండి వ్యవసాయ వస్తువుల దిగుమతిని అనుమతించడానికి మన దేశం నిరాకరించిందని, భారతీయ రైతుల ప్రయోజనాలు , సంక్షేమానికి అన్నింటికంటే ప్రాధాన్యత ఇస్తుందని కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. భోపాల్‌లోని భారతీయ శాస్త్ర విద్య పరిశోధనా సంస్థ (ఐఐఎస్ఈఆర్) స్నాతకోత్సవంలో చౌహాన్ మాట్లాడుతూ... ఆధునిక భారత్ ఆత్మవిశ్వాసంతో నిండి ఉందని , తన సొంత ప్రజల ప్రయోజనాలను కాపాడుకునే విషయంలో ఎవరికీ భయపడదని అన్నారు.

**బైట్ .. SHIVRAJ**

**NSD**

## RAJADURAI : SAPNA DP-I 26.08.2025
## PM-GUJARAT VISIT

Prime Minister Narendra Modi flagged off the Made in India battery electric vehicles (BEVs) 'E-Vitara' from Hansalpur in Gujarat today. The vehicles will be exported to over 100 countries, including key markets like Europe and Japan. PM who is on a two day visit to Gujarat, took a tour of the exhibition at Suzuki Motor’s plant at Hansalpur in Ahmedabad.

Taking a giant leap towards self-reliance in clean energy, the PM also launched the next phase of India’s battery ecosystem with the start of local production of hybrid battery electrodes at the Hansalpur-based TDS Lithium-Ion Battery Plant. The plant, is a joint venture of Toshiba, Denso and Suzuki, which will boost domestic manufacturing and clean energy innovation. More than eighty percent of the battery value will now be manufactured within India. This Green energy plant will also boost India’s green manufacturing footprint. In a social media post, the Prime Minister today said that today is a special day in India’s quest for self-reliance and its emergence as a hub for green mobility. He added these initiative will give a big boost to India’s battery ecosystem.

**<><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/1129 HRS**

**INDIAN NAVY**

The Indian Navy will commission two of its advanced stealth frigates, Udaygiri and Himgiri, in Visakhapatnam, today. The P-17A frigates displace about 6,700 tonnes, making them slightly larger than their predecessor Shivalik-class frigates. They feature an improved hull design to reduce radar cross section. The ceremony will be presided over by Defence Minister Rajnath Singh.

**<><><>**

**SHUKLA MP-II 26.08.2025**

**US - INDIA - TARIFFS**

The United States has officially issued a public notice imposing additional 25 per cent tariffs on imports from India. The new duties will come into effect tomorrow. The notice has issued by the Department of Homeland Security through US Customs and Border Protection (CBP). It said the tariffs implement President Donald Trump’s Executive Order signed August 6. The tariffs will apply to a broad range of Indian products listed in the annex to the notice.

In August this year, Trump slapped an additional 25 per cent tariff, raising the overall levy to 50 per cent on goods coming from India, as a penalty for New Delhi's continued purchase of Russian oil. India has decried the so-called secondary tariffs as unfair, unjustified and unreasonable. India reiterated that it will do whatever it can to safeguard its national interest.

**MAYUR/NANDINI/NET/0656**

**SHUKLA: ABHISHEK MP-I 26.08.2025**

**RAN SAMWAD-2025**

Chief of Defence Staff (CDS) General Anil Chauhan will inaugurate the tri-services joint dialogue program "Ran Samvad-2025" at the Army War College in Dr. Ambedkar Nagar in Madhya Pradesh today. Union Defence Minister Rajnath Singh will attend Ran Samvad on the closing ceremony tomorrow. A report:

**V/C- PRASHANT**

***Ran Samwad is a first-of-its-kind initiative, wherein each thematic session will be led by serving officers sharing their first-hand operational insights and reflections from modern battlefields. Today's sessions will discuss identification of emerging technologies in the battlefield and their impact on warfare, timelines for production of military equipment and use of AI technology for drones. Some joint doctrines and technology perspectives and capability roadmaps will also be released during the event. Prashant Sharma Akashvani News, Bhopal***

**PRASHANT SHARMA/BHOPAL/ MAIL 0754 HRS**

**SHUKLA MP-I 26-08-2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall, likely to continue over Gujarat till Saturday and over Rajasthan till tomorrow. IMD also predicted heavy to very heavy rainfall over Delhi, Chandigarh, Haryana, Punjab, Jammu and Kashmir, Ladakh, Odisha and Coastal Andhra Pradesh today. Heavy rainfall is also expected at isolated places over Chhattisgarh, Himachal Pradesh, Uttarakhand, West Madhya Pradesh, Madhya Maharashtra, Konkan, Goa, Coastal Karnataka, Kerala, Mahe and Telangana today. The weather agency further predicted thunderstorms accompanied by lightning and gusty winds in places over Bihar, Gujarat, Interior Karnataka, Jharkhand, Telangana, Nagaland, Manipur, Mizoram,Tripura and Andaman and Nicobar Islands.

**<><>SHIVANG/VISHNU/0728**

**SHUKLA MP-I 26.08.2025**

**GOVT - COMMITTEE**

The government has set up three high-level committees to celebrate the 150th birth anniversaries of Sardar Vallabhbhai Patel and tribal icon Birsa Munda, and birth centenary of Atal Bihari Vajpayee. According to the Union Culture Ministry, Prime Minister Narendra Modi will be the chairman of all three committees. The Committee is tasked to approve plans, programmes, supervise and guide the commemoration ceremony across the country. Vallabhbhai Patel was born on 31st October 1875 in Nadiad, Gujarat. Mr Patel played an instrumental role in the country's struggle for freedom. He had successfully accomplished the task of integrating 565 Princely States into the Union of India within a remarkably short span of time- a feat unprecedented in history. Vallabhbhai Patel is also known as the Iron Man of India.

Birsa Munda is a celebrated tribal icon and freedom fighter. Tribal movements against British rule, like the Ulgulan (Revolution) led by Birsa Munda, were not only pivotal in challenging British oppression but also inspired a national awakening. Birsa Munda, revered as Bhagwan by tribal communities, led a fierce resistance against the exploitative colonial system, making his birth anniversary on 15th November a fitting occasion to honor tribal heroes.

Atal Bihari Vajpayee was a poet, writer and statesman, who served as Prime Minister for three terms. To commemorate the birth anniversary of Atal Bihari Vajpayee, 25th December is observed as Good Governance Day. During his tenure as Prime Minister, India carried out the Pokhran-II nuclear tests in 1998. In 2015, he was conferred upon the country's highest civilian honour- Bharat Ratna.

CB/**DIPENDRA/BHUPENDRA/0540**

**SINGHAL EP-I 25.08.2025**

**REV PRESIDENT-FIJI**

Prime Minister of Fiji Sitiveni Ligamamada Rabuka today called on President Droupadi Murmu at Rashtrapati Bhavan in New Delhi. President Droupadi Murmu said, India remains committed to strengthening its relations and development partnership with the Pacific Island Countries, among which Fiji remains a special partner.

The President stated that India remains committed to strengthening its relations and development partnership with the Pacific Island Countries, among which Fiji remains a special partner. She said that capacity building

has always been an important pillar of India-Fiji relations, including through the ITEC training programmes for Fijian officials in Indian institutions. President Murmu noted that digital technologies have brought about a revolution in financial inclusion in India, and that the country will be happy to share its initiatives such as UPI payment systems, Jan Dhan, and Aadhar with Fiji. Both leaders expressed confidence that this visit will open new avenues for cooperation, which will benefit the people of both countries.

**<><><>Bhupendra/Dipendra/2013**

**SHUKLA MP-I 26.08.2025**

**SHIVRAJ CHOUHAN - IISER**

Union Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has said that the government has refused to allow the import of agricultural goods from the United States, prioritizing the interests and welfare of Indian farmers above all else. Speaking at the convocation ceremony of the Indian Institute of Science Education and Research (IISER) in Bhopal, Mr. Chouhan said, the new Bharat is full of confidence and does not fear anyone when it comes to safeguarding the interests of its own people. He emphasized that the government would not sign any agreement that goes against the interests of India's farmers and fishermen. The minister also highlighted Prime Minister Narendra Modi's call to the 144 crore citizens of India to prefer indigenous goods for daily use which would generate employment opportunities and strengthen the economy.

**CB/SUDHIR/IANS/0532**